ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 13
సంచిక : 255
పేజీలు : 5 వెల రూ. 2/-
ఆదివారం
04 డిసెంబర్ 2025

PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## కొండగట్టు అంజన్న రుణం తీర్చుకుంటున్నా


ధర్మసత్రం, మాల విరమణ క్షేత్రం నిర్మాణానికి భూమిపూజ: పవన్‌కల్యాణ్




# చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే

- రాష్ట్రానికి నష్టం కలిగించే చిన్న తప్పు కూడా చేయను
- పాలమూరు-రంగారెడ్డికి మొదటి విడత 45 టీఎంసీలు.. మలివిడత 45 టీఎంసీలకు అనుమతి ఇవ్వాల్సిందే
- లేదంటే జూరాల నుంచి 70 టీఎంసీలు తరలిస్తాం
- జగన్, చంద్రబాబు, మోదీ.. ఎవరు అడ్డుపడతారో చూస్తా:
- పాలమూరు-రంగారెడ్డికి 90 టీఎంసీలకు అనుమతివ్వాలని సభ ఏకగ్రీవ తీర్మానం..

వివరాలు 2లో



కేసీఆర్‌కు పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు తాగు, సాగునీరివ్వాలని లేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పేరిట రూ.55 వేల కోట్లలో.. కాంట్రాక్టర్లకు రూ.20 వేల కోట్ల బిల్లులు ఇచ్చి రాష్ట్రాన్ని కొల్లగొట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు ఎవరూ అభ్యంతరం చెప్ప కూడదనే వాటిని పునర్విభజన చట్టంలో చేర్చారు. ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతాన్ని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడంతో కొత్త ప్రాజెక్టు అని చంద్రబాబు అడ్డం పడ్డారు.

## హైదరాబాద్ విభజనపై బీఆర్ఎస్ పోరు..

- జంటనగరాల ఉనికి లేకుండా చేయడంపై ఆందోళనలు
- 17న సికింద్రాబాద్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం
- ఆపై రైలు రోకోలు, ధర్నాలు
- బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడి




## భారీ ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్‌లో రెండు వేర్వేరు ఘటనల్లో 14 మంది మావోయిస్టుల మృతి..
మృతుల్లో కుంట ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు





# అమెరికా బందీగా వెనెజువెలా అధ్యక్షుడు!

దేశం నుంచి వెలుపలకు తరలింపు
ఆ దేశ రాజధానిపై భీకర దాడులు
తమ చమురు వనరుల కబ్జాకు
అగ్ర రాజ్యం చేసిన కుట్ర:
మదురో ప్రభుత్వం ఆగ్రహం

**వాషింగ్టన్ డీసీ, జనవరి 3:**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నంత పని చేశారు. వెనెజువెలాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను నిర్బంధించినట్లు శనివారం ఆయన ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్వహణ, అక్రమంగా అధికారంలో కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మదురోను అధికారం నుంచి దింపేందుకు అనేక నెలలుగా ఒత్తిడి తీసుకువస్తున్న అమెరికా చివరకు ఆయనను అదుపులోకి తీసుకుంది. ఇవే ఆరోపణలపై 1989లో పనామాపై దాడి చేసి ఆ దేశ సైనిక పాలకుడు మాన్యుయెల్ నొరీగాను పదవీచ్యుతిడిని చేసిన నాటి నుంచి లాటిన్ అమెరికాలో నేరుగా అమెరికా జోక్యం చేసుకోవడం ఇదే మొదటిసారి.
వెనెజువెలాపై భారీ స్థాయిలో దాడులు జరిపి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను బంధించి దేశం వెలుపలకు తరలించినట్లు ట్రూత్ సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ వెల్లడించారు. వెనెజువెలాను తమ అధీనంలోకి తీసుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తోందని 2013లో హ్యూగో షావెజ్ స్థానంలో అధికారాన్ని చేపట్టిన మదురో గతంలో ఆరోపించారు. అమెరికా భద్రతా సంస్థల సహకారంతో ఈ ఆపరేషన్‌ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపిన ట్రంప్ మరిన్ని వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడిస్తానని ప్రకటించారు. మదురోను ఎలైట్ స్పెషల్ ఫోర్సెస్ ట్రూప్స్ బంధించినట్లు అమెరికా అధికారి ఒకరు తెలిపారు.

వివరాలు 2లో





# చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే

హైదరాబాద్: “చచ్చినా తెలంగాణ కోసం చస్తాం. ఈ మట్టిలోనే కలుస్తాం. ఈ ప్రజల కోసమే పోరాడతాం. ఇదీ.. ఇక్కడున్న వారి అందరి చిత్తశుద్ధి. మా అందరికీ భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. తెలంగాణ నీళ్లు, నిధులు, అభివృద్ధి విషయంలో మాకందరికీ ఏకాభిప్రాయం ఉంది. నూటికి నూరు శాతం ఈ తెలంగాణ కోసం నిక్కచ్చిగా.. నిటారుగా నిలబడతాం తప్ప.. ఎవరికీ తలవంచం”అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడతామన్నారు. “పాలమూరు-రంగారెడ్డికి 45 టీఎంసీలు మొదటి విడత.. 45 టీఎంసీలు మలివిడత అనుమతులు రావాల్సిందే. అనుమతి ఇవ్వకపోతే జూరాల నుంచి 70 టీఎంసీలను మేము తరలిస్తాం. జూరాలకు వచ్చిన జలాలను వచ్చినట్టు ఇటే తరలిస్తా. ఆపడానికి జగన్ వస్తారా? చంద్రబాబు వస్తారా? నరేంద్రమోదీ వస్తారా? ఎవరు అడ్డుకుంటారో నేను చూస్తా. ‘తెలంగాణ అభివృద్ధి, రైతుల పట్ల తమ చిత్తశుద్ధిని ఎవరైనా ప్రశ్నిస్తే.. తోలు తీస్తా’ అన్న వారి నాలుక కోస్తా. నా పదాలు అన్‌పార్లమెంటరీ అయితే రికార్డుల నుంచి తొలగించండి. కానీ ప్రజల మదిలో శాశ్వతంగా ఉంచడానికి అధికారికంగా ఇక్కడ మాట్లాడుతున్నా. రాజకీయంగా ఎన్ని అభిప్రాయ భేదాలైనా ఉండొచ్చు కానీ తెలంగాణ హక్కుల కోసం అందరం కలిసి పోరాడాలి. ఏకతాటిపై నిలబడాలి. కానీ సభలో ఉండకుండా భారాస, భాజపా పారిపోయాయి. ఈ కుర్చీలో ఉన్నంత కాలం.. తెలంగాణకు నష్టం కలిగించే చిన్న తప్పు కూడా చేయను. ఇది దేవుడి మీద ఆన. తెలంగాణ హక్కులకు భంగం కలగనివ్వను” అని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. అసెంబ్లీలో కృష్ణానదీ జలాలపై శనివారం నిర్వహించిన స్వల్పకాలిక చర్చలో సుమారు 2 గంటల పాటు సీఎం మాట్లాడారు. “వైఎస్ జగన్‌కు పంచభక్ష పరమాన్నాలు పెట్టి.. కేసీఆర్ భుజం తట్టి ప్రోత్సహిస్తే.. నేను చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపించా. అదీ నా చిత్తశుద్ధి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆపండి.. అని అడిగితే మా మీద గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపించారు. ఆ పనులు ఆగాయో.. లేదో తేల్చేందుకు నిజనిర్ధారణ కమిటీని పంపించండి. ఆయన నాయకత్వంలో పనిచేసిన నేను.. ఆ నాయకత్వాన్ని, ఆ పార్టీని వదిలిపెట్టాను. అలాంటిది నేను తెలంగాణకు అన్యాయం చేస్తానా? మొదట నాకు తెలంగాణ. ఆ తర్వాతే పార్టీ. నాలాంటి వాళ్లు తెలంగాణ ప్రజల హక్కులను తాకట్టు పెడతారా? తెలంగాణను సస్యశ్యామలం చేయాలని కంకణంకట్టుకొని బయలుదేరా. కేసీఆర్ శాసనసభకు హాజరై ఏమైనా సూచనలు ఇస్తారని అనుకున్నా. ఈ ప్రభుత్వం ఆ సూచనలు పరిగణనలోకి తీసుకుంటుందని చెప్పాం. అందుకే వారి డిమాండ్ మేరకు సమావేశం ఏర్పాటు చేసుకున్నాం.

ఎవరి తోలుతీయాలో ప్రజలే నిర్ణయించేవారు..

కృష్ణా జలాలపై చర్చ పెట్టాలని ప్రతిపక్షమే కోరింది. కేసీఆర్ పార్టీ కార్యాలయంలో సమావేశం పెట్టి కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని చెప్పారు. బీఏసీలో కృష్ణా జలాలపై చర్చ జరగాలని ప్రతిపక్షమే అడిగింది. కానీ ముఖాముఖి చర్చలో పాల్గొనేందుకు సభకు రాలేదు. ‘సభలు పెట్టండి. తోలుతీస్తాం..’ అన్నారు. సభలోకి వచ్చి చర్చల్లో పాల్గొంటే ఎవరి తోలు తీయాలో 4 కోట్ల మంది ప్రజలే నిర్ణయించేవారు. కృష్ణాజలాల కేటాయింపుపై 1976లో బచావత్ ట్రైబ్యునల్ ఏర్పాటైంది. ఇప్పుడు 2026 లోకి వచ్చినా ఈ పంచాయితీ తెగలేదు. ఇదో రావణ కాష్టంగా మారింది.

తప్పుడు లెక్కలు ఇచ్చింది కేసీఆర్ బంధువే..

అప్పటి నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ.. కేసీఆర్‌కు సమీప బంధువు అయిన మురళీధర్‌రావు రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ హక్కులు కాలరాయాలని తప్పుడు లెక్కలతో అప్పటి ప్రణాళికశాఖకు లేఖరాశారు. ఈ అబద్ధాల కాగితంపై కేంద్రం వద్ద 2015 జూన్ 18, 19 తేదీల్లో చర్చ జరిగినపుడు 299 టీఎంసీలు చాలని తెలంగాణ ప్రతినిధిగా ఎస్‌కే జోషి సంతకం పెట్టారు. ఈ సంతకం తెలంగాణకు మరణ శాసనం అయింది. తెలంగాణకు మంజూరైన 24 ప్రాజెక్టుల సామర్థ్యం ప్రకారం 490 టీఎంసీలు ఇవ్వాలని కోరలేదు. 2016లోనూ ఇలాగే సంతకం పెట్టారు. ఈ సమావేశానికి చంద్రబాబు, కేసీఆర్ హాజరయ్యారు. నీటి పంపకాలపై తీర్పు వచ్చే వరకు పాత ఒప్పందం ప్రకారం ముందుకు వెళ్తామని 2020లోనూ చెప్పారు. అది ఏపీకి వందకు రెండు వందల శాతం అనుకూలంగా మారింది. తెలంగాణ ప్రాంతం కోసం ప్రాణాలిచ్చేందుకు సిద్ధమైనట్లు చెప్పుకొనే కేసీఆర్ తెలంగాణకు ప్రాణప్రదమైన నీళ్లను తాకట్టు పెట్టారు.

రాష్ట్ర భవిష్యత్తు తాకట్టు పెట్టారు

2016లో జరిగిన ఎపెక్స్ కమిటీ సమావేశంలో సముద్రంలో కలిసే గోదావరి నీటిని ఏవిధంగా వినియోగించుకోవాలన్న విషయమై కేసీఆర్ చర్చ చేయడంతో చంద్రబాబు మదిలో ఆలోచన వెలిగి.. బనకచర్లకు పునాది పడింది. చంద్రబాబు గతంలో పాత యజమాని కావడంతో 2016లో కేసీఆర్ భయపడి ఉండొచ్చు. జగన్ వచ్చిన తరువాత 2020లోనూ కేసీఆర్ గట్టిగా మాట్లాడలేదు. నీటి పంపకాలు తేలేందుకు ఇంకా ఎన్నేళ్లు పడుతుందో తెలియని పరిస్థితుల్లో తీర్పు పేరిట రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారు. అంతర్జాతీయ జలవిధానం ప్రకారం పరీవాహక ప్రాంతం ప్రకారం నీటి కేటాయింపులు జరగాలి. ఈ లెక్కన తెలంగాణకు 71శాతం.. ఏపీకి 29 శాతం రావాలి. ఉమ్మడి రాష్ట్రానికి చేసిన 811 టీఎంసీల కేటాయిపుల్లో తెలంగాణకు 555 టీఎంసీలు రావాలి. నీటి లభ్యత 1005 టీఎంసీలు తీసుకుంటే 763 టీఎంసీలు రావాలి. ఎపెక్స్ కౌన్సిల్ వద్ద కేసీఆర్ ఈ వాదన వినిపించలేదు. ఇప్పుడేమో తెలంగాణకు రావాల్సిన హక్కులను కేంద్రం, ఎపెక్స్ కౌన్సిల్ వద్ద తాకట్టుపెట్టామని మాపై అబద్ధ ప్రచారం చేస్తున్నారు. నిజాలు బయటపెట్టేలోపే అబద్ధాన్ని ఊరంతా తిప్పాలని పన్నాగం పన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ శ్రీశైలం బ్యాక్‌వాటర్ ద్వారా రోజుకి 4.47 టీఎంసీలు చౌర్యం చేస్తే.. కేసీఆర్ తన హయాంలో ఏపీ రోజుకి 13.17 టీఎంసీలు దోచుకునేలా బహుమానం ఇచ్చారు.

ప్రతిపాదించింది మాజీ ఎంపీ విఠల్‌రావు..రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల కోసం ప్రాజెక్టు కట్టాలని మాజీ ఎంపీ విఠల్‌రావు ప్రతిపాదన చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పేరు పెట్టాల్సి వస్తే ఆయన పేరు పెట్టాలి. ఈ ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తయితే రూ.85 వేల కోట్లు అవసరం. లేదంటే రూ.లక్ష కోట్లకు చేరుతుంది. 2022 వరకు ప్రాజెక్టు అంచనాలు రూపొందించలేదు. ఏడేళ్లు అంచనాలు లేకుండా ఈ ప్రాజెక్టులో రూ.20 వేల కోట్లు ఖర్చు చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును రాష్ట్ర నిధులతో కట్టుకుంటామని చెప్పారు. మహబూబ్‌నగర్ కరవు ప్రాంతం. ఏఐబీపీ కింద ప్రాజెక్టును చేర్చితే 90శాతం కేంద్ర నిధులు వచ్చేవి. పోలవరానికి ఇచ్చినట్లు రాష్ట్రానికి ఇచ్చే పరిస్థితి తలెత్తేది. లేకుంటే నరేంద్రమోదీ తెలంగాణలో కాలుపెట్టలేని పరిస్థితి ఉండేది. సొంత నిధులతో నిర్మిస్తామని ఆర్ఈసీ నుంచి స్వల్పకాల వ్యవధికి (12ఏళ్లు) 11.50 నుంచి 11.90 శాతం వడ్డీకి నిధులు తెచ్చారు. ఈ వడ్డీరేటుకు జూదం ఆడేవారు కూడా అప్పు తీసుకోరు. మేం అధికారంలోకి వచ్చిన తరువాత తక్కువ వడ్డీకి 36 ఏళ్ల కాలపరిమితికి ఆ రుణాన్ని పునర్వ్యవస్థీకరించాం. మైనర్ ఇరిగేషన్‌లో పొదుపు ద్వారా 45 టీఎంసీలు, పోలవరం నుంచి కృష్ణాకు మళ్లించే గోదావరి జలాల్లో ఎగువ రాష్ట్రాలు వినియోగించుకునే 45 టీఎంసీలు కలుపుకొని ఈ ప్రాజెక్టుకు 90 టీఎంసీలకు కేసీఆర్ ప్రభుత్వం అనుమతులు కోరింది. మిషన్ కాకతీయ చెరువుల పునరుద్ధరణతో 150 టీఎంసీలు వాడుతున్నారంటూ ఏపీ ప్రభుత్వం.. సీడబ్ల్యూసీకి వివరాలు అందించింది. దీనివల్ల 90 టీఎంసీలకు అనుమతులు ఎలా వస్తాయి? ఈ విషయంపై మేము అధికారంలోకి వచ్చాక.. కేంద్రంతో సంప్రదింపులు జరిపి.. చెరువులకు సంబంధించి క్లస్టర్ వారీగా వివరాలు అందజేసి, 45 టీఎంసీలకు ముందుగా అనుమతి ఇవ్వాలని కోరాం” అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

కేంద్రానికి తీర్మానం.. సభ ఆమోదం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సభలో పాలమూరు-రంగారెడ్డిపై ఏకగ్రీవ తీర్మానం ప్రతిపాదించారు. “తెలంగాణలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తీవ్ర కరవు ప్రాంతం. అత్యంత వెనుకబడిన ప్రాంతం. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. నాటి ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత..ఈ ప్రాజెక్టు అంచనాలు, నిర్మాణ వ్యయాలు విపరీతంగా పెరిగిపోయాయి. వీటిని పరిగణనలోకి తీసుకొని పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ 90 టీఎంసీలతో సాగు, తాగునీటి కోసం సంబంధిత అన్ని అనుమతులను సత్వరమే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా శాసనసభ తీర్మానించింది. ఇరు రాష్ట్రాల అంతర్రాష్ట్ర జల వివాదాలన్నీ పరిష్కరించే వరకూ ఏపీ ప్రభుత్వం చేపట్టబోతున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు.. పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు.. లేదా మరే ఇతర రూపంలోనైనా గోదావరి జలాలను తరలించేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వరాదు” అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా సభ తీర్మానించింది. ప్రైవేటు యూనివర్సిటీ సవరణ బిల్లును మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రవేశపెట్టారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అసెంబ్లీని సోమవారానికి వాయిదా వేశారు.

# మాంజా పంజా.. తస్మాత్ జాగ్రత్..

**చైనా మంజా వాడితే కఠిన చర్యలు**
**సోదాలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు**

హైదరాబాద్,జనవరి3:

నైలాన్ ‘చైనీస్‘ మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యవకు కారణం అవుతోంది. ఇది శోచనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ ? చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్‌మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్ ్÷బైర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర్ణం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది. మానవులకే కాదు, పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు, కాకులు, గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదయ్యాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తనలిఖీలు చేపట్టారు. చైనీస్ మంజా అమ్మకాలపై నిషేదం ఉందని, అమ్మితే కఠినచర్యలు తప్పవవని సైబరాబాద్ పోలీసుల సూచనలు చేశారు. చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మవద్దు, కొనవద్దన్నరు. చైనీస్ మాంజా విక్రయం, నిల్వ, రవాణా చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఇంటి పైకప్పులు, టెర్రస్ ల పై గాలిపటాలు ఎగరవేసేటప్పుడు అదనపు జాగ్రత్తలు తప్పనిసరి. గోడ అంచులు లేని మి÷-దదె పై నుంచి కింద పడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు లేదా పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి. రోడ్లు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయ కూడదు.విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, సెల్ టవర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయడం ప్రమాదకరం. విస్తృతమైన బహిరంగ ప్రదేశాలు, మైదానాలను మాత్రమే గాలిపటాలు ఎగురవేయడానికి అనువైనవి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. తద్వారా ప్రమాదలను కొంతవరకు నివారించవచ్చు. రోడ్డుపై వేలాడుతున్న గాలిపటాల దారాలు కనిపిస్తే వెంటనే జీహెచ్ఎమ్ సీ అధికారులకు సమాచారం ఇవ్వాలి. తెగిపోయిన గాలిపటాల దారాలను రోడ్లు, చెట్లపై కనిపిస్తే సురక్షితంగా సేకరించి జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలి. చెట్లపై లేదా విద్యుత్ తీగలపై చిక్కుకున్న దారాలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకూడదు.వాహనదారులు గాలిపటాల సీజన్‌లో మితవేగంతో ప్రయాణించాలి.చిన్న పిల్లలను రోడ్లపై లేదా జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయడానికి అనుమతించకూడదు. చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# హైదరాబాద్ విభజనపై బీఆర్ఎస్ పోరు..

హైదరాబాద్, జనవరి 3 :

హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాలను అశాస్త్రీయంగా, అడ్డగోలుగా విభజించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 17 నుంచి ఆందోళనలు చేపడుతామని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం జంటనగరాల ఉనికి లేకుండా, సికింద్రాబాద్ చరిత్రను, సంస్కృతిని నాశనం చేసేందుకు కుట్ర పన్నుతున్నదని మండిపడ్డారు. తెలంగాణభవన్‌లో శనివారం ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేకానందగౌడ్, ముఠా గోపాల్, పార్టీ నేత పవన్‌కుమార్‌తో కలిసి తలసాని మీడియాతో మాట్లాడారు.

జంటనగరాల విభజనను వ్యతిరేకిస్తూ ఈ నెల 17న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని చెప్పారు. అనంతరం మేధావులు, వివిధ సంఘాల నేతలు, విద్యార్థి నేతలతో చర్చించి రైలురోకో, ధర్నాలు, ర్యాలీలు చేపడుతామని వెల్లడించారు. ప్రజాపోరాటాలు ఉధృతం చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. జంటనగరాలను 300 వార్డులుగా విభజిస్తున్నారని, కనీసం నగర మేయర్, డిప్యూటీ మేయర్‌కు కూడా తెలియకుండా చేయాల్సిన రహస్య ఎజెండా ఏమున్నదని ప్రశ్నించారు. సికింద్రాబాద్ అంటే కంటోన్మెంట్, రాష్ట్రపతిభవన్, లష్కర్ బోనాలు అని చెప్పారు. సికింద్రాబాద్ పేరు లేకుండా ఇష్టానుసారంగా విభజిస్తామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటుచేయాలని తలసాని డిమాండ్‌చేశారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే హైదరాబాద్ పేరు మార్చాలి అని సవాల్ విసిరారు.

ఇలాంటి సీఎంను, స్పీకర్‌ను చూడలేదు..

ఎంతోమంది ముఖ్యమంత్రులను, స్పీకర్లను చూశాంగానీ, ఇలాంటి సీఎంను, స్పీకర్‌ను చూడలేదని తలసాని ఎద్దేవా చేశారు. గంటన్నరపాటు రేవంత్‌రెడ్డి బూతు పురాణం మాట్లాడుతున్నా స్పీకర్ అడ్డుచెప్పలేదని విమర్శించారు. స్పీకర్ కనీసం ప్రతిపక్ష సభ్యుల వైపు చూడటం లేదని, తమను నిలువరిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలకు చేతలకు పొంతనలేదని అన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుంటామని చెప్తూనే.. తమ అభిప్రాయం చెప్పకుండా అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతిపక్ష సభ్యులుగా తాము ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి తీరును విమర్శించాల్సి ఉంటుందని, మైక్ ఇవ్వను అని స్పీకర్ కరాఖండిగా చెప్పినప్పుడు ఇక హౌస్‌లో ఉండి ప్రయోజనమేమిటని, అందుకే సెషన్‌ను బహిష్కరించామని చెప్పారు.

పిచ్చోడి చేతిలో రాయిలా రాష్ట్రం : వివేకానందగౌడ్

రాష్ట్రం పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ విప్ వివేకానందగౌడ్ విమర్శించారు. అవగాహనరాహిత్యంతో సీఎం తీసుకునే చర్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి తలెత్తిందని మండిపడ్డారు. సీఎంకు ఉదయం 11 గంటల వరకు ఇన్‌కమింగ్, ఆ తర్వాత ఔట్‌గోయింగ్, సాయంత్రం కౌంటింగ్ తప్ప ఇంకేమీ తెలియదని ఎద్దేవా చేశారు. సీఎంకు కలెక్షన్ల మీద తప్ప దేనిమీద ధ్యాస లేదని విమర్శించారు.

# అమెరికా బందీగా వెనెజువెలా అధ్యక్షుడు!

(మొదటి పేజీ తరువాయి)

ధ్రువీకరించకుండా ఖండించిన రక్షణ మంత్రి

మదురో నిర్బంధం, తరలింపును వెనెజువెలా ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ ఆ దేశ రక్షణ మంత్రి వ్లాదిమిర్ పద్రినో మాత్రం అమెరికన్ చర్యను ఖండించారు. స్వతంత్ర, సార్వభౌమ దేశమైన వెనెజువెలాలో విదేశీ దళాల చొరబాటు మరణాలు, వేదన, విధ్వంసాన్ని మిగిల్చినట్లు ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. ట్రంప్ ట్రూత్‌లో పోస్ట్ పెట్టిన సమయంలోనే పద్రినో వీడియో వెనెజువెలా ప్రభుత్వ మీడియాలో ప్రసారమైంది. కాగా, మదురోను వ్యతిరేకిస్తున్న వివిధ లాటిన్ అమెరికన్ ప్రభుత్వాలు 2024 ఎన్నికలను మదురో చోరీ చేశారని ఆరోపించాయి. అమెరికా ప్రత్యక్ష జోక్యాన్ని వ్యతిరేకిస్తూ గత దురాక్రమణలు, జోక్యాన్ని తాజా ఘటన గుర్తు చేస్తోందని లాటిన్ అమెరికన్ ప్రభుత్వాలు పేర్కొన్నాయి.

పేలుళ్ల ప్రభావంతో ఎమర్జెన్సీ ప్రకటన

వెనెజువెలా రాజధాని కరాకస్ శనివారం తెల్లవారుజామున భీకర పేలుళ్లతో దద్దరిల్లింది. దీంతో మదురో ప్రభుత్వం నేషనల్ ఎమర్జెన్సీని ప్రకటించి సైనిక బలగాలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చింది. మిరండా, అరాగ్వ, గుయేరా రాష్ట్రాలలో కూడా దాడులు జరిగినట్లు ప్రభుత్వం తెలిపింది. తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో దాదాపు గంటన్నర పాటు పేలుళ్లు, విమానాల హోరు, నల్లటి దట్టమైన పొగతో కరాకస్ కంపించిపోయింది. ఉత్తర కరాకస్‌లోని ప్రధాన సైనిక స్థావరం ఉన్న ప్రాంతంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయి చీకట్లు అలుముకున్నాయి. ఫ్యుర్టే టియూనా, లా కార్లోటా సైనిక స్థావరా సమీపంలో పేలుళ్లు వినిపించినట్లు స్థానిక మీడియా తెలిపింది. కాగా, వెనెజువెలా మిత్ర దేశాలైన క్యూబా, ఇరాన్ కరాకస్‌పై అమెరికా జరిపిన దాడులను ఖండించాయి.

మదురో దంపతులపై న్యూయార్క్‌లో విచారణ

పదవీచ్యుత వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్ న్యూయార్క్‌లో నేరారోపణలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా అటార్నీ జనరల్ పామ్ బోండి తెలిపారు.

అధికారం చేపట్టేందుకు సిద్ధం: మచాడో

అమెరికా దళాలు వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోని బంధించిన తర్వాత దేశానికి స్వేచ్ఛా సమయం ఆసన్నమైందని ఆ దేశ ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరీనా మచాడో శనివారం ప్రకటించారు. ‘వెనెజువెలా ప్రజలారా, స్వేచ్ఛా సమయం ఆసన్నమైంది’ అంటూ ఆమె సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 2024 జూలైలో దేశాధ్యక్షుడిగా మదురో తిరిగి ఎన్నిక అయినప్పటి నుంచి అజ్ఞాత జీవితాన్ని గడుపుతున్న నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మచాడో అధ్యక్షుడిగా రాజ్యాంగ బాధ్యతలను ప్రతిపక్ష అభ్యర్థి ఎడ్మండో గొంజాలెజ్ ఉరుటియా వెంటనే చేపట్టాలని పిలుపునిచ్చారు.

## పేస్ 2 లో నిర్వాసితులతో
## కలిసి కేక్ కట్ చేసిన మల్లెపల్లి సోమిరెడ్డి..

ఏ ఎం న్యూస్ పటాన్చెరు :



సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం జిహెచ్ఎంసిలో కలిసిన తెల్లాపూర్ పరిధిలోని కొల్లూర్ డబుల్ బెడ్‌రూమ్ ఫేస్ 2, (కెసిఆర్ నగర్ 2) లో స్థానిక నిర్వాసితు లతో శ్రీ వసునామ నూతన సంవత్సర సందర్భంగా వారితో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర 2026 వేడుకలను ఆనందంగా జరుపుకున్నామని తెల్లాపూర్ మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు వారితోపాటు కుమార్ గౌడ్, జీతేందర్ పాల్గొన్నారు ఈ నూతన సంవత్సర శుభాకాంక్షల కార్యక్రమంలో స్థానిక నాయకులు కోటేశ్ నాయక్, షకీల్, రషీద్, ఇమ్రాన్, మోహిన్, సిరాజ్, రాంచరణ్, లక్ష్మణ్ పాల్గొని ఒకరినొకరు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలుపుతున్నారు ఈసందర్భంగా తెల్లాపూర్ మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి మాట్లా డుతూ కొత్త సంవత్సరం (2026)ప్రతి కుటుంబానికి సంతోషం, శాంతి, అభివృద్ధిని తీసుకు రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువత ఎక్కువగా పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో అనుమానాస్పదంగా మృతి చెందిన ప్లంబర్
## భర్తను కడతేర్చిన కట్టుకున్న భార్య..

ఏ ఎం న్యూస్ ఓయూ:



నాచారం మల్లాపూర్ లో అనుమానాస్పదంగా మృతి చెందిన ప్లంబర్ ను కట్టుకున్న భార్య కడతేర్చింది. కలకాలం భర్తతో కలిసి ఉండవలసిన భార్య.. భర్త పాలిట కాల యముడిగా మారింది. స్థానికులు వెల్లడించిన వివరాల ప్రకారం ఒడిస్సాకు చెందిన నారాయణ బెహరా (35) వృత్తి రీత్యా ప్లంబర్. గత ఏడాది క్రితం మల్లాపూర్ మీర్పేట్ శాంతి నగర్ లో భార్య బంధిత బెహరా (27) తో, కుమార్తె (6) తో కలిసి ఉంటు న్నారు. మృతుడు నారాయణ తరచుగా మద్యం సేవించేవాడు. ఈ క్రమంలో నూతన సంవత్సరం సందర్భంగా ప్లంబర్ గా పనిచేసే బీహార్ కు చెందిన విద్యాసాగర్ మద్యం సేవించి గురువారం రాత్రి 8 గంటలకు ఇంటికి వచ్చాడు. భార్యాభర్తల మధ్య జరిగిన ఘర్షణలో భార్య బంధిత బెహరా భర్త తలపై బలంగా కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. విద్యాసాగర్, బంధిత ఇద్దరు కలిసి నారాయణ చంపారు. నారాయణను తామే చంపేయమని ఇద్దరూ ఒప్పుకోవడంతో ఇద్దరిని కస్టడీకి తీసుకొని రిమాండ్ తరలించారు వీరిద్దరి అక్రమ సంబంధమే నారాయణ హత్యకు దారి తీసింది.

## కొండగట్టు అంజన్న రుణం తీర్చుకుంటున్నా

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :



కొండగట్టు అంజన్న అంటే తనకిష్టమని.. ఆయన తనకు పునర్జన్మనిచ్చారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గతంలో తన వాహనానికి హైటెన్షన్ విద్యుత్తు తీగలు తగిలినప్పుడు తాను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ తెలియదని.. ఇది ముమ్మాటికీ కొండగట్టు అంజన్న దయేనని చెప్పారు. అందుకే స్వామి పట్ల అపార భక్తిని, కృతజ్ఞతను కనబర్చేందుకు తన వంతు సేవ చేస్తున్నానన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కొండగట్టు పుణ్యక్షేత్రంలో తితిదే నిధులు రూ.35.19 కోట్లతో నిర్మించతలపెట్టిన 96 గదుల ధర్మసత్ర భవన సముదాయంతోపాటు మాల విరమణ క్షేత్ర నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. “గతంలో ఈ ఆలయానికి వచ్చినప్పుడు భక్తుల సౌకర్యార్థం వసతి సముదాయాన్ని నిర్మించాలని అర్చకులు కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటవడంతో ఈ విన్నపాన్ని తితిదే బోర్డు సభ్యుల ముందు పెట్టగా వారు ఆమోదించడంతో ఈ నిధులు వచ్చాయి. ఇందుకు సహకరించిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడులకు కృతజ్ఞతలు. మోదీ, చంద్రబాబుల సహకారంతో ఇలా అంజన్న దేవుడి రుణాన్ని తీర్చుకుంటున్నా. కొండగట్టు అంజన్న విశ్వాంతర్యామి. ఆయనకు సేవ చేసుకునే అవకాశాన్ని భాగ్యంగా భావిస్తున్నా. తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కోరిన విధంగా ఇక్కడ గిరి ప్రదక్షిణ వసతికి నా వంతు సహకారం అందిస్తా. నేను కూడా వచ్చి అందుకోసం కరసేవ చేస్తా. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు” అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఏపీ ఉప ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధికి నిధులు తీసుకురావడం అభినందనీయమన్నారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి కర్త, కర్మ, క్రియ పవన్‌కల్యాణ్ అని అన్నారు. అంతకుముందు ఆలయంలో పవన్‌కల్యాణ్ ప్రత్యేక పూజలు చేశారు. ఉప ఆలయాల్ని కూడా దర్శించుకున్నారు.

తెలంగాణలో పోరాట శక్తి ఉన్న యువతకు కొదవ లేదని.. అలాంటి యువతకు జనసేన సిద్ధాంతాలు బలాన్నిస్తాయని పవన్‌కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా నాచుపల్లి సమీపంలోని ఓ రిసార్ట్‌లో తెలంగాణ నలుమూలల నుంచి వచ్చిన పార్టీ ముఖ్య నాయకులతో అంతర్గత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ‘జనసైనికులు తెలంగాణకు భవిష్యత్తు కావాలి. డబ్బున్న నాయకులు నాకు వద్దు.. దమ్మున్న యువత కావాలి. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితోనే నేను పార్టీ పెట్టాను. నాకు సిద్ధాంతం లేదని కొందరు విమర్శిస్తుంటారు.. సిద్ధాంతపరంగా లెఫ్టో, రైటో ఏదో ఒకటి తెల్చుకోవడం తేలిక. కానీ నిలకడగా ఉండటమే కష్టం. అందుకే జనసేన పరంగా నేను సెంట్రలిస్ట్‌ని. దేశంలో మెజారిటీ శాతం ప్రజలు పాటించే హిందూ ధర్మం గురించి మాట్లాడినంత మాత్రాన నేను ఇస్లాంను వ్యతిరేకించినట్లు కాదు. నేను ఏ వర్గానికి, మతానికి కొమ్ముకాయను. కేవలం రాజ్యాంగానికి మాత్రమే కొమ్ముకాస్తా. ఏపీ నుంచి తెలంగాణకు వలసలు పెరిగితే ఇక్కడ ఉన్న వారికి ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. అక్కడ ప్రగతి కనిపిస్తే వలసలు తగ్గి తెలంగాణ యువతకు కూడా మేలు జరుగుతుంది’ అని పవన్‌కల్యాణ్ పేర్కొన్నట్లు పార్టీ నాయకులు ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యులుగా, ఉప సర్పంచులుగా గెలిచిన పార్టీకి చెందిన 130 మందితోపాటు ఓడిపోయిన సర్పంచి అభ్యర్థులతో పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా మాట్లాడారు. సమావేశంలో జనసేన రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రామ్, ప్రచార కార్యదర్శి సాగర్‌తోపాటు రాష్ట్ర మహిళా నాయకులు శిరీష, స్వాతిరెడ్డి, లిఖిత పాల్గొన్నారు.

అభివాదం చేస్తూ.. తీగను చూసి అప్రమత్తమై..

పార్టీ నేతలతో సమావేశానంతరం పవన్ కల్యాణ్ హెలిప్యాడ్ వద్దకు వెళ్లడానికి కారులో రిసార్టు నుంచి బయటకు వస్తుండగా గేటు బయట వందల సంఖ్యలో అభిమానులు గుమిగూడారు. వారి కోసమని వాహనంపై కూర్చుని అభివాదం చేస్తూ వచ్చారు. వాహనం ముందుకు కదులుతున్న సమయంలో పైన కేబుల్ టీవీకి సంబంధించిన తీగలు కనపడగానే అప్రమత్తమైన పవన్‌కల్యాణ్ ఒక్కసారిగా వాహనంపైన పడుకున్నారు. తర్వాత లేచి అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

## భారీ ఎన్‌కౌంటర్

చర్ల :

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బస్తర్ డివిజన్‌లోని సుక్మా, బీజాపుర్ జిల్లాల్లో శనివారం జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఆరుగురు మహిళలు. మరణించిన వారిలో మావోయిస్టు కీలక నాయకుడు, కుంట ఏరియా కమిటీ కార్యదర్శి సచిన్ మంగడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సుక్మా జిల్లాలోని కిష్టారం అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల ద్వారా సమాచారం అందుకున్న డీఆర్జీ(డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్) బృందాలు పెద్దఎత్తున ఆ ప్రాంతానికి ఆపరేషన్ కోసం వెళ్లాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. కాల్పులు ఆగిన తర్వాత ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన బలగాలు 12 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించాయి. అందులో ఐదుగురు మహిళా మావోయిస్టులున్నారు. ఏకే-47లు, ఇన్సాస్, ఎస్ఎల్ఆర్‌లతోపాటు పెద్ద మొత్తంలో ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. కుంట డీవీసీఎం సచిన్ మంగడు మృతి చెందినట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ బీజాపూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. గత ఏడాది జూన్‌లో ఐఈడీ పేల్చి కుంట ఏఎస్పీ ఆకాశరావు గిరిపుంజే మరణానికి కారకులైన మావోయిస్టులు ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు ఆయన చెప్పారు. కిష్టారం, కుంట ఏరియా కమిటీలో చురుగ్గా పని చేసే 4, 8 ప్లాటూన్లకు చెందిన కీలక మావోయిస్టులు ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారని వారిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. మరో ఘటనలో.. బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీసుస్టేషన్ పరిధిలోని గగన్‌పల్లి-ముర్కిపార్ అడవుల్లో తెల్లవారుజామున 5 గంటలకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. వారిని పామేడు ఏరియా కమిటీ సభ్యుడు హుంగా మడకం ఎలియాస్ పంచుగ, పార్టీ ప్లాటూన్ కమిటీ సభ్యురాలు ఐతి ముచాకి ఎలియాస్ జోగిగా గుర్తించారు.

## కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య
# తెలంగాణ రాష్ట్ర 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

– కొత్త వరవడితో ముందుకువెళ్తాం
నూతన భవన నిర్మాణం చేపడతాం...
– కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య
రాష్ట్ర అధ్యక్షులు అరికెపూడి గాంధీ...



ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :
తెలంగాణ రాష్ట్ర కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను హైదరాబాద్‌లోని అమీర్పేట రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సివిరావు, అధ్యక్షులు ఆరెకపూడి గాంధీ గార్ల చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కమ్మ సంఘాలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సంఘాలను బలోపేతం చేసే విధంగా రాష్ట్ర సంఘం ఏల్లవేళల కృషి చేస్తుందని, అందులో భాగంగానే ఈ కొత్త సంవత్సరంలో ఒక కొత్త వరవడితో ముందుకు సాగుతామని, త్వరలోనే నూతన భవన నిర్మాణం కూడా చేపడతామని పేర్కొన్నారు. అది పూర్తి అయితే రాష్ట్ర లోని రూరల్ సంఘాల ద్వారా మనం రాష్ట్ర సంఘం సహాయం చేస్తామని అన్నారు. కొంత మంది కావాలనే సంఘాల విచ్ఛిన్నం కోసం పనిచేస్తూ వారి పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వారి గురించి మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదని హితువు పలికారు. ఈ సమావేశానికి కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వర రావు సంధానకర్త గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ళూరు చంద్రమౌళి, పల్లెంపాటి శివన్నారాయణ, పోలవరపు శ్రీనివాస ప్రసాద్, సంయుక్త కార్యదర్శి పాతూరి వెంకటరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పినపాక ప్రభాకర్ రావు, తాళ్లూరి జీవన్ కుమార్, పొట్లూరి పాండు రంగారావు, కోశాదికారి డాక్టరు పునుకొల్లు నాగభూషణము, కమీటి సభ్యులు చాపరాల శ్రీనివాస దాస్ , కాజా కళ్యాణ చక్రవర్తి, కంకణాల శివాజీ , ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ కమిటీ మెంబర్ సత్యనారాయణ, రాష్ట్రం లోని వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర క్యాలెండర్ తో పాటు భాగ్యనగర కమ్మ సేవా సంఘాల సమన్వయ సమితి, హైదరాబాద్, సమైక్య కమ్మసంఘం, మోతీనగర్, కమ్మ సంఘం, మేడిపల్లి సివి ఆర్ న్యూస్ క్యాలెండర్లు ఆవిష్కరించారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు పూల మొక్కను
# అందించిన న్యాయవాది పోగుల నవీన్ పటేల్..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :




తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, న్యాయవాది పోగుల నవీన్ పటేల్ శనివారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని బంజారాహిల్స్ లోని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛ మిచ్చి, పూల మొక్క ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించి వారికి హృదయపూర్వక నూతన సంవత్సర(2026) శుభాకాంక్షలు తెలిపి వారి ఆశీస్సులు తీసుకున్నారు. వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ విద్యావంతులైన యువత క్రియాశీల రాజకీయాల్లోకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వానికి,వారికి మధ్య వారధిగా ఉండాలని పోగుల నవీన్ పటేల్ కి సూచించారు. పోగుల నవీన్ కి ఎప్పుడైనా నా సహాయం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసాల వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని, మంత్రిని, ఎమ్మెల్యేని ఒకే రోజు కలిసి
# శుభాకాంక్షలు తెలిపిన ఫిరోజ్, వారి టీం..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :





నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే క్రమంలో ఒకేరోజు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ని, మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ని, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్‌ని శనివారం(ఒకే రోజు) వేరువేరుగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి, శాలువాతో వారికి (వాళ్ళకి) ఘనం గా సన్మానించి వారికి( వాళ్ళకి) నూతన సంవత్సర(2026) శుభాకాంక్షలు తెలిపారు జూబ్లీ హిల్స్ నియోజకవర్గం యూసఫ్‌గూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మైనార్టీ నాయకుడు, యూత్‌లో మంచి క్రేజ్ ఉన్న ఫిరోజ్, ఈ శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమంలో ఫిరోజ్ తో పాటు వారి టీం సభ్యులు, డివిజన్ స్థాయినాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు

## ఏచూరి మురళీ ప్రసాద్ కుటుంబాన్ని
# ఆశీర్వదించిన శివలింగు పూజారి

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



భారతదేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్రం రుద్ర ప్రయోగ జిల్లా లో హిమాలయ పర్వతశ్రేణులలో కొలువైనటువంటి రోడ్డు మార్గం లేని శివుని పవిత్ర హిందూ మందిరాలైన 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీ కేదార్నాథ్ జ్యోతిర్లింగం ఆలయానికి ప్రధాన పూజారి గా ఇటీవల నియామకమైన పేరులోని లింగ అని పెట్టుకున్న శివలింగు పూజారి యూసఫ్ గూడా లక్ష్మీ నరసింహ నగర్ వాస్తవ్యులు శివ భక్తుడు ఏచూరి మురళి ప్రసాద్ ఆహ్వాన మేరకు వారి గృహమును సందర్శించి వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ లక్ష్మీ నరసింహ నగర్ లో కొలువైనటువంటి కాశీ విశ్వనాథ దేవాల యాన్ని పుష్య పౌర్ణమి సందర్భంగా శనివారం సందర్శించి బస్తివాసులను ఆశీర్వదించారు.

## అన్నదాన కార్యక్రమం
# నిర్వహించిన కార్పొరేటర్ బాబా పసియుద్దిన్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



ఇస్లాం మతం ను స్వీకరించిన మొదటి వ్యక్తి, మొదటి ముస్లిం, షియా ముస్లింలకు మొదటి ఇమామ్ అయిన హజ్రత్ అలీ పుట్టినరోజు ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రజబ్ 13న జరుపుకుంటారు. ఈ పుట్టినరోజు గ్రేగోరియన్ క్యాలెండర్ ప్రకారం ప్రతి సంవత్సరం మారుతుంది కానీ జనవరి లేదా ఫిబ్రవరిలో హజ్రత్ అలీ పుట్టినరోజులు ఘనంగా జరుపుకుంటారు ముస్లింలు. ఈ సాంప్రదాయాన్ని అనుసరిస్తూ శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ స్థానిక దర్గాలో ప్రార్థనలు చేసి హాజరత్ అలీ నామాన్ని స్మరించుకున్నారు. తరువాత వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించి ఆయనే స్వయంగా ప్రజలకు వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## వినతి పత్రం సమర్పించిన
# బిఆర్ఎస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో నివాస ప్రాంతాలకు అతి సమీపంగా ఉన్న ఓవర్ హెడ్ విద్యుత్ లైన్లు, హై టెన్షన్ వైర్లు, ట్రాన్స్మిషన్ టవర్లు, ప్రజల ప్రాణానికి అతి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని అటువంటి సమస్య గురించి మీరు పట్టించుకోని ప్రమాద సూచికల బోర్డులు, తాత్కాలిక విద్యుత్ నియంత్రణ, ప్రత్యేక భద్రతలు చేపట్టాలని, నివాస ప్రాంతాల్లో ఉన్న హై టెన్షన్ లైన్లను అండర్ గ్రౌండ్ కు మార్చే దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించి తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ శాఖ అధికారులైన ముషారఫ్ ఫారుఖీ( ఐఏఎస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్)తో పాటు శివాజీ( డైరెక్టర్)లకు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి వారికి వినతి పత్రం సమర్పించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీత. ఈ వినతి పత్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తో శనివారం కలిసి వెళ్లి స్థానిక సమస్యల గురించి వారికి వివరించి వినతి పత్రం అధికారులకు అందజేశారు.

## ఘన నివాళులు అర్పించిన
# బీసీ జేఏసీ చైర్మన్ వి.చిన్న శ్రీశైలం యాదవ్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు బీసీ జేఏసీ చైర్మన్ వి.చిన్న శ్రీశైలం యాదవ్ . ఈ కార్యక్రమంలో మీసం లవ కుమార్ (నగర మాలమహానాడు అద్యక్షుడు)తో పాటు స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనారు.

## సిఐని మర్యాదపూర్వకంగా
# కలిసిన వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



కొత్త సంవత్సరంలో ప్రముఖ వ్యక్తులను, అధికారులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపే క్రమంలో మధురానగర్ పోలీస్ స్టేషన్ సిఐ ప్రభాకర్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి వారికి నూతన సంవత్సర(2026) శుభాకాంక్షలు తెలిపారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు. ఈ శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు( వెంగళరావు నగర్ డివిజన్ ), కార్పొరేటర్ భర్త అయిన విజయ్ పాల్గొన్నారు.

# వనపర్తి మెడికల్ కళాశాలలో
# సీటు సాధించిన జోసఫిన్ సేల్స్ సంపత్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



తెలంగాణ మెడికల్ కౌన్సిల్, సుల్తాన్ బజార్ హైదరాబాద్ ఫోన్ నెంబర్ 24657639 కు డాక్టర్ మహేష్ కుమార్ (ఎండి ), డాక్టర్ దాడం లాలయ్య కుమార్ (ఎంబిబిఎస్/ ఐపీఎస్ ఐఆర్ఎస్ రిటైర్డ్ ) ఇలా కమిటీ ద్వారా రెండు సంవత్సరాల తెలంగాణ మెడికల్ కాలేజ్ ఇంటర్నెట్ షిప్ కోర్స్ కోసం దరఖాస్తు చేసుకున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ పోలీస్ లైన్ లోని జోసెఫిన్ సేల్స్ సంపత్ కి జి ఎం సి వనపర్తి మెడికల్ కాలేజీలో కేటాయింపు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అని తెలిపారు. తెలంగాణ మెడికల్ కాలేజ్ కేటాయించిన ఉత్తరేణి ప్రకారం 7/1/2026 లోపు రిపోర్ట్ చేయాలని ఒకవేళ అల చేయని పక్షం లో కేటాయింపు ఉత్తర్వు రద్దు చేపడుతుందని తెలిపారు. ఏదిఏమైనా మెడికల్ కాలేజీ వనపర్తిలో సీటు సంపాదించిన జోసెఫిన్ సేల్స్ సంపత్ కి వారి కుటుంబ సభ్యులతో పాటు, సన్నిహితులు, పోలీస్ లైన్ వాసులు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వారికి తెలిసిన ఎల్ఎన్ నగర్ నివాసి, సోషల్ వర్కర్ విక్రమ్( విక్కీ గా పిలవబడే) మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో సీటు సంపాదించడం మామూలు విషయం కాదని, ఆమె పట్టుదలకు ఇది నిదర్శనం అని అన్నారు. సమయంలోపు వనపర్తికి వెళ్లి మెడికల్ కాలేజీలో చేరి భవిష్యత్తులో పదిమందికి సేవ చేసే విధంగా( డాక్టర్ గా) ఎదగాలని అన్నారు.

## ఓయూ ఆర్ట్స్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం
## సావిత్రిబాయి పూలే జయంతి

ఏ ఎం న్యూస్ ఓయూ:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో శనివారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఆర్ట్స్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి ప్రొఫెసర్లు, ఉద్యోగులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ మాయాదేవి మాట్లాడుతూ దోపిడీ, పీడన,అణచివేత ఉన్న ఆనాటి సమాజంలో పోరాడి అట్టడుగు వర్గాల ప్రజల కు ప్రత్యేకించి మహిళలకు విద్యనందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని పేర్కొ న్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో నేటితరం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా నాగేశ్వరరావు మాట్లాడుతూ అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాలకు విద్యనందించిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని తెలిపారు. పూలే రాసిన "గులాంగిరి" పుస్తక అంశాలను సిలబస్‌లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (హాస్టల్స్) డాక్టర్ బాలు నాయక్, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో చైర్ పర్సన్ డాక్టర్ సి ఎస్ స్వాతి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి .స్వాతి, ఓయూ ఫారెన్ రిలేషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ, ప్రొఫెసర్ రాములు, ఓయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చల్లమల్ల వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ ఇందిర, ప్రొఫెసర్ కృష్ణ కుమార్, డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్, డాక్టర్ నమ్రత, డిఆర్ శాంసన్, ఏఆర్ పి శ్రీనాథ్, పి. లింగారెడ్డి, అపర్ణ పాల్గొన్నారు.

## ఏపీ ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన
# కూకట్పల్లి జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు అంజన్న ఆలయంలో టీటీడీ కేటాయించిన రూ. 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం, 96గదుల సత్రం నిర్మాణాలశంకుస్థాపనకు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రికి హెలిప్యాడ్ వద్ద కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్, తెలంగాణకుచెందిన పలువురు నాయకులు స్వాగతం పలికారు.

## బి.ఆర్.ఎస్ హయాంలో
# ఆనాటి స్టడీ టూర్ ఖర్చులు ప్రజాధనం వృధా కాదా
## కూకట్పల్లి ఎమ్మెల్యేను ప్రశ్నించిన ఎం. యుగంధర్ రెడ్డి

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి స్టడీ టూర్ ఖర్చులు ప్రజాధనం వృధా కాదా, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అంతా తెలిసే మాట్లాడుతున్నాడా, అవగాహన లేక మాట్లాడు తున్నాడా అంటూ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చెప్పిన మాటలు కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలు ఏవిధంగా అర్థం చేసుకోవాలో ఆయనకి తెలియాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్టడీ టూర్ పేరుతో కార్పొరేటర్లు కోట్లాది రూపాయలు చేసిన ఖర్చు ఆనాడు ప్రజా ధనం వృధా ఖర్చుగా అనిపించలేదు గానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో కార్పొరేటర్లు స్టడీ టూర్ కి వెళితే ప్రజా ధనం వృథాగా ఖర్చు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తీవ్రంగా విమర్శించారు.

## సమాజంలో అణచివేతకు గురైన వర్గాలకు
# విద్యే ఆయుధమని నిరూపించిన వీర వనిత జ్యోతిరావు పూలే
## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



సమాజంలో అణచివేతకు గురైన వర్గాలకు విద్యే ఆయుధమని నిరూపించిన వీరవనిత జ్యోతిరావు పూలే అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ సమాజం లో అణచివేతకు గురైన వర్గాలకు విద్యే ఆయుధమని నిరూపించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. ఆమె చూపిన ధైర్యం, దృఢ సంకల్పం, సేవా భావం నేటి తరానికి మార్గదర్శకం అని కొనియా డారు. విద్యతోనే విముక్తి, సమానత్వంతోనే అభివృద్ధి అన్న ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగిద్దాం అని సూచనలు చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆ మహాత్మురాలికి శతకోటి వందనాలు తెలుపుతున్నట్లు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు.

## కొత్త సంవత్సరం సందర్భంగా
# కాంగ్రెస్ పార్టీ అధినేతలను కలిసిన గొట్టిముక్కల దేశాలు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్) నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేంద్ర రెడ్డిని, అలాగే పీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సంజీవ్, మేకల మైకిల్ దేశాల్ మిత్ర మండలి సభ్యులతో కలిసి వారికి శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై సానుకూల చర్చలు జరిపారు.

# మీ పిల్లల ఆరోగ్యం పై జాగ్రత్త తీసుకోండి
## – మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



ప్రస్తుత కాలంలో మారుతున్న వాతావరణ పరిస్థితుల ప్రకారం మీ పిల్లలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం ప్రస్తుతం జిహెచ్ఎంసిలో కలిసిన తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్. ఆయన ఎ ఎం న్యూస్ రిపోర్టర్ తో మాట్లాడుతూ మీ పిల్లలకు ఉదయాన్నే వేడి నీరు తాగించాలని సూచించారు. దగ్గు జలుబు వంటి వ్యాధులు మీ పిల్లలకు చేరినట్లయితే వెంటనే స్థానిక డాక్టర్ ని సంప్రదించాలని అన్నారు. పెద్దవాళ్ల గురించి మాట్లాడుతూ మీరు కూడా ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ వ్యాధుల్ని దరిచేరనీయకుండా చూసుకోవాలని అన్నారు. చలిలో పిల్లల్ని బయటికి పంపవద్దు అని పెద్దవాళ్ళని కోరారు.